ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026




### ముత్యంపేటలో అక్రమ కట్టడాల

# కూల్చివేత

- చివరకు న్యాయమే గెలిచిందన్న గ్రామస్తులు
- బాధ్యులపై కఠిన చర్యల కోసం డిమాండ్
- అధికారులు చేయలే, అడ్వకేట్ చేశారు



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిపై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను గురువారం అధికారులు కూల్చివేయడం ద్వారా గ్రామంలో న్యాయం గెలిచిందన్న భావన వ్యక్తమవుతోంది. అక్రమ కట్టడాన్ని రాజకీయ పలుకుబడితో కట్టడంతో అధికారులు సైతం వెనుకంజ వేశారు అయినప్పటికీ హైకోర్టు అడ్వకేట్ ముందుకు వచ్చి పోలీసులు అధికారులతో కలిసి అక్రమ కట్టడని కూల్చివేయించారు. అక్రమ కట్టడం వెనుక మాజీ ఉప సర్పంచ్ ముత్తగారి శిరీష్ గౌడ్ తన భార్య ముత్తగారి రోజా పేరుపై రిజిస్టర్ చేసి నిర్మించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ హై కోర్టు తుది ఆదేశాల మేరకు ఈ కూల్చివేత పై చర్యలు చేపట్టారు.

**పాఠశాల స్థలం అక్రమన పై గ్రామస్తుల ఆగ్రహం...**

గ్రామస్తుల కథనం ప్రకారం, ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన సర్వేనెంబర్ 638/ ఎ /1, 638 /ఎ/ 2,638/ ఎ ఏ లో రెండు


- మిగతా 2లో..




# గుట్టలు తవ్వుతున్నారు

- అనుమతులు ఉన్నాయి కానీ సాయంత్రం ఐదు తర్వాత త్రవ్వకాలు ఏమిటి
- పట్టా పేరుతో త్రవ్వకాలు కానీ గుట్టలు తవుతున్నారు
- గుట్టల్లో ఉన్న విలువైన చెట్లు ధ్వంసం అవుతున్నాయి
- గుట్టలు తవ్వుతున్నారు గుట్టలు కూడా పట్టాలు ఉన్న ల్యాండేనా



**పొతంగల్ ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం రాంపూర్ గ్రామ శివారు ప్రాంతంలో పట్టా ల్యాండ్ పేరుతో అనగా గుట్ట తవ్వకాలు చేస్తున్నారని అసలు ఇది గుట్ట నా లేకుంటే రెవిన్యూ ప్లేస్ ఆ లేకుంటే పట్టా ల్యాండ్ ఆ, లేకుంటే ఫారెస్ట్ ఆ, ఏది అని తేల్చాల్సిన అవసరం అధికారులపై ఉందని కొంతమంది ప్రజలు అంటున్నారు. ఒకవేళ ఫారెస్ట్ లేక రెవెన్యూ అయితే లేక ఇతర భూమి అయితే గుట్టల్లో, కొండల్లో ఉన్న విలువైన చెట్లు ధ్వంసం అవుతున్నాయని పలువురు విమర్శలు చేస్తున్నారు .ఈ విషయంలో ఏది నిజం అధికారులు ఇతరులు తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు. రాంపూర్ గుట్ట పరిసర ప్రాంతాల నుంచి మొరం సాయంత్రం ఐదు తర్వాత కూడా త్రవ్వకాలు చేస్తూ రవాణా


- మిగతా 2లో..


### పదో తరగతి విద్యార్థి

# కిడ్నాప్ విఫలం

**కోటగిరి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో చదివి విద్యార్థి గత కొద్ది రోజుల నుంచి ఇంటి నుంచి తన సొంత గ్రామమైన తిరుమలాపూర్ గ్రామానికి వెళ్లే క్రమంలో, కోటగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో నిలబడి ఉండగా ఓ వ్యక్తి వస్తావా అని అడగడంతో, లిఫ్ట్ ఇస్తాను రమ్మని అనడంతో సదరు విద్యార్థి గౌతమ్ ద్విచక్ర వాహనం ఎక్కి తన గ్రామానికి వెళ్లే ప్రయత్నంలో సదురు


- మిగతా 2లో..




# ముత్యంపేటలో అక్రమ కట్టడాల కూల్చివేత

ఎకరాల 11 గుంటల స్థలం సుమారు రెండు కోట్ల వరకు విలువచేసే స్థలాన్ని గత ప్రభుత్వ కాలంలో ఉప సర్పంచ్‌గా ఉన్న శిరీష్ గౌడ్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆక్రమించారు. ఆ స్థలాన్ని తన భార్య రోజా పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి, అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించారు.నిర్మాణం ప్రారంభ దశలోనే గ్రామస్తులు ఈ విషయాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అయిన ఫలితం లేకపోవడంతో గ్రామస్తులతా కలిసి కోర్టును ఆశ్రయించి గ్రామస్తులు న్యాయపోరాటానికి దిగారు. ప్రభుత్వ భూమిని రక్షించేందుకు, పిల్లల భవిష్యత్తు కోసం గ్రామస్తులు కలిసి తెలంగాణ హై కోర్టును ఆశ్రయించారు. కోర్టు ప్రారంభంలోనే నిర్మాణాన్ని యథాస్థితిలో నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

అయితే, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా రాజకీయ పలుకుబడితో అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని నీర్మాణాన్ని పూర్తి చేసి, షాపులు, గదులను అద్దెకు ఇచ్చినట్లు గ్రామస్తులు ఆరోపించారు.

**హై కోర్టు తుది ఆదేశాలు .... జేసీబీతో కూల్చివేత**

సుమారు నాలుగు నుంచి ఐదేళ్ల పాటు కేసు విచారణ కొనసాగిన అనంతరం, హై కోర్టు స్పష్టమైన తుది తీర్పు ఇచ్చింది. ఆక్రమిత కట్టడాలను పూర్తిగా కూల్చివేసి, ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వ పాఠశాలకు అప్పగించాలని ఆదేశించింది.

అధికారులు ఆలస్యం చేయడంతో, హై కోర్టు అడ్వకేట్ సరళ మహేందర్ ముత్యంపేటకు చేరుకొని దోమకొండ ఎస్సై ప్రభాకర్ భద్రతతో డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఎంపీడీవో ప్రవీణ్ ఎమ్మార్వో సుధాకర్ ల సమక్షంలో జేసీబీ యంత్రాలతో అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చివేశారు. ప్రస్తుతం ఆ భూమిని అధికారికంగా పాఠశాల యాజమాన్యానికి అప్పగించారు.

**జర్నలిస్టులపై కేసులు -- గ్రామస్తుల ఆగ్రహం...**

ఈ అక్రమ నిర్మాణంపై గతంలో వార్తా కవరేజ్ చేసిన జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం కూడా తీవ్ర వివాదానికి కారణమైంది. నిజాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టులను భయపెట్టేందుకు కేసులు పెట్టారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**పిల్లల భవిష్యత్తు కోసమే....**

పాఠశాల భూమిని కాపాడటం కోసం మేము ఎన్నో సంవత్సరాలు పోరాడాం. చివరకు న్యాయం జరిగింది. ఇది గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనం" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామంలో ఇకపై ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే శిరీష్ గౌడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

భవిష్యత్తులో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని,

ఈ ఘటన ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల బాధ్యతను మరోసారి గుర్తు చేసింది. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు కఠిన పర్యవేక్షణ, అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ముత్యంపేట ఘటన న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచిందనీ చెప్పాలి.

# గుట్టలు తవ్వుతున్నారు

చేస్తున్నారని ఇలా త్రవ్వకాలు చేయవచ్చా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తుండగా అనుమతులు ఉన్నాయి కానీ ఇలా సాయంత్రం పూట త్రవ్వకాలు రవాణా చేయవచ్చా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ విషయంలో తాసిల్దార్ గంగాధర్ కామ్లేను వివరణ ఫోన్లో కోరగా రెండు రోజులు అనుమతులు ఇచ్చామని ప్రభుత్వ పనుల కోసం రోడ్డు పనుల కోసం మొరం తరలిస్తున్నారని సమాధానం ఇచ్చారు పట్టా ల్యాండ్ లో పోతుందని సమాధానం ఇవ్వడం జరిగింది

## పదో తరగతి విద్యార్థి

# కిడ్నాప్ విఫలం

ద్విచక్ర వాహనపుదారుడు మండల కేంద్రం సరిహద్దు దాటిన పిదప ఓ రైస్ మిల్ దాటిన పిదప బండి ఆపి, కిడ్నాప్ చేసే యత్నం చేయడం జరిగిందని సదురు బాలుడు గౌతమ్ ఆయన తండ్రి లక్ష్మణ్ తెలిపారు. తనను కిడ్నాప్ చేసే యత్నం చేస్తున్నట్టు విద్యార్థి గ్రహించి తప్పించుకొని, ఇతరుల సహకారంతో మళ్ళీ చౌరస్తా ప్రాంగానికి వచ్చి, కుటుంబ సభ్యులకు తెలపడం జరిగిందని తెలిపారు. పదో తరగతి విద్యార్థిని లిఫ్ట్ పేరుతో ఊరు బయట తీసుకువెళ్లి కిడ్నాప్ చేసే యత్నం చేసిన సంఘటన మండలంలో కలకలం రేపుతుంది, ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు అదేవిధంగా వారి యొక్క తల్లిదండ్రులు కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని కోటగిరి మండలంలో కిడ్నాపర్లు సంచరిస్తున్నారని తన కొడుకుకు కిడ్నాప్ చేసే ప్రయత్నాలు జరిగాయని మెసేజ్ ఇవ్వడం జరిగింది

## నిజాంబాద్ రాష్ట్రస్థాయి దివాంగుల రన్నింగ్ మ్యూజికల్ చైర్ పోటీలు





ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 19

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం దివ్యాంగుల కోసం రాష్ట్రస్థాయి రన్నింగ్ మ్యూజికల్ చైర్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడి ప్రతిభ కనపరిచారు. ఈ పోటీలో ఇందల్వాయి గ్రామానికి చెందిన ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థి షేక్ రోమన్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కర్రీ సునీత విజేతలుగా నిలిచారు చేతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందిస్తూ వారి ప్రతిభను కొనియాడారు దివాన్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో గృహ పడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు

# పాలెం లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు.





**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి ఆరోగ్య కేంద్రంలోని పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కమ్మర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజారు ఆకుల మారుతి ఆధ్వర్యంలో ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలిస్తూ ఎత్తు,బరువు, రక్తపోటు తదితర పరీక్షలు నిర్వహించారు.సాధారణ అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది కార్యక్రమానికి సహకరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిబిరాలు ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలోసుజాత, ఆశా వర్కర్లు,ఉపాధ్యాయుల బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మెండోరా: ఫిబ్రవరి /19 (ప్రజా జ్యోతి)**

హిందూ సామ్రాజ్య స్థాపకుడు, వీరశూర వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని మెండోరా మండల కేంద్రంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన గురించి మాట్లాడుతూ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా దక్షతకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన త్యాగాలు, యుద్ధ నైపుణ్యం, ప్రజల పట్ల చూపిన కర్తవ్యబద్ధతను స్మరించుకున్నారు.

కార్యక్రమంలో భాగంగా యువకులు భారీ ర్యాలీ నిర్వహించి జై శివాజీ నినాదాలతో మండల కేంద్రం మారుమోగించారు.

ఈ వేడుకల్లో బజరంగ్ దళ్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.



# ఇస్రోజీవాడిలోచత్రపతి శివాజీ మహారాజ్ జయంతి 396వ జయంతి ఉత్సవాలు





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**

శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ పాల్గొన్నారు వీరత్వం, ధైర్యసాహసం, స్వరాజ్య భావనకు చిరస్మరణీయ ప్రతీక అయిన శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజు గారి 396వ జయంతి ఉత్సవాలు కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ప్రజా భాగస్వామ్యంతో అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ మహారాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే కమిటీ అధ్యక్షులు లోకోటి విట్టల్ రావు, ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాష్ రావు క్యాషియర్ లోకోటి రమేష్, సెక్రటరీ లోకటి లింగారావు సలహాదారులు లోపటి బలవంతరావు తదితరులు పాల్గొన్నారు.
ఉదయం నుంచే శివాజీ మహారాజు విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించగా, యువత కాషాయ జెండాలు చేతబట్టి "జయ జయ శివాజీ" నినాదాలతో గ్రామాన్ని మారుమ్రోగించారు. డీజే సౌండ్స్‌తో దేశభక్తి గీతాలు, శౌర్య గీతాలు వినిపించడంతో ఉత్సవాలకు మరింత ఉత్సాహం నెలకొంది.

ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, మహిళా సంఘాల ప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ శివాజీ మహారాజు జీవితం ధైర్యం, న్యాయం, సమర్థ పాలనకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటాలు, ప్రజల సంక్షేమాన్ని ముఖ్యంగా భావించిన పరిపాలనా విధానం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.ప్రత్యేకంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, కష్టకాలంలోనూ వెనుకడుగు వేయని శివాజీ మహారాజు గుణాలు ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని, సమాజ సేవా భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చిన్నారుల కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి పాటలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి జయంతి వేడుకలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు గ్రామ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచాయి.

# సీఎం కప్ 2025-26లో రాష్ట్రస్థాయికి కామారెడ్డి హాకీ జట్లు



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**

సీఎం కప్ 2025-26 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు కామారెడ్డి జిల్లా హాకీ బాలబాలికల జట్లు ఈరోజు ఉత్సాహభరిత వాతావరణంలో బయలుదేరాయి. జిల్లా క్రీడాకారులు కామారెడ్డి రైల్వే స్టేషన్ నుండి హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియం కు ప్రయాణమయ్యారు.
రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటుకొని జిల్లా కీర్తిని నిలబెట్టాలని సంకల్పంతో బాలబాలికల జట్లు ప్రయాణం ప్రారంభించాయి. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణం క్రీడాభిమానులతో కళకళలాడింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షధ్వానాలతో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రంగ వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడుతూ రాష్ట్రస్థాయిలో విజయాలు సాధించాలని సూచించారు. హాకీ అసోసియేషన్ అధ్యక్షులు నీలం లింగం మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో హాకీ క్రీడ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని, ఈ పోటీలు యువతకు గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు.ట్రెజరర్ నోముల మధుసూదన్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణాల భాస్కర్ రెడ్డి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ, జట్టు భావనతో ఆడి విజయం సాధించాలని ఆకాంక్షించారు. హాకీ కోచ్‌లు ఆంజనేయులు, లక్ష్మణ్ గారు క్రీడాకారులకు తగిన మార్గదర్శకాలు అందిస్తూ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని ప్రేరేపించారు.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈ జట్లు ఇప్పుడు రాష్ట్రస్థాయిలో కూడా సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. సీఎం కప్ పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అరుదైన అవకాశంగా నిలుస్తున్నాయి.కామారెడ్డి జిల్లా హాకీ జట్లు విజయపథంలో దూసుకెళ్లి జిల్లా గౌరవాన్ని మరింత పెంచాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నాబార్డ్ వారి సౌజన్యంతో నిజామాబాద్ డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన సదస్సు



**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి)**

బాన్సువాడ మండలం కొల్లూరు గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో నిజామాబాద్ డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ
వీక్ లో భాగంగా కొల్లూరు గ్రామంలో డిసిసిబి బ్యాంకు యొక్క స్కీమ్స్ మరియు పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ మరియు సైబర్ క్రైమ్ గురించి గోల్డ్ లోన్, కర్షక్ మిత్రా లోన్ స్కీం గురించి వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ గౌడ్ ,ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్వర్ , ఎఫ్ ఎల్ సి సి అంజయ్య,గ్రామ సర్పంచ్ నాందేవ్, మాజీ ఎంపీపీ చిన్న ,వెంకన్న గ్రామస్తులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



**సదాశివనగర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంకు డాక్టరేట్ పురస్కారం పొందిన సందర్భంగా ఎస్సి విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మేడ్చల్ ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# అకట్టుకున్న చిన్నారుల వేషధారణ



**సదాశివనగర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చిన్నారులు జిజి యాబాయి, ఛత్రపతి శివాజీ మహారాజ్ పాత్రల్లో వేషధారణ అందరిని ఆకట్టకుంది.
విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో అందరినీ మెప్పించారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర మహావీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ మరియు ఆయన తల్లి జిజియా బాయి జీవిత విశేషాలను చిన్నారులు వేషధారణ ద్వారా ప్రదర్శించారు. జిజియాబాయి పాత్రలో ఓ చిన్నారి చూపిన తల్లిప్రేమ, ధైర్యసాహసాల సందేశం సభికులను కట్టిపడేసింది. అలాగే శివాజీ పాత్రలో మరో చిన్నారి కత్తిసాములు, దేశభక్తి సంభాషణలతో చప్పట్లు అందుకున్నాడు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చిన్నారులను అభినందించారు. విద్యార్థుల్లో చరిత్రపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్యం, పరాక్రమం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.

# టీజీపీఏ కామారెడ్డి జిల్లా కమిటీ రద్దు



**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కార్యవర్గాన్ని పరిపాలనా కారణాలు, ఇతర అనివార్య పరిస్థితుల కారణంగా గురువారం నుండి అమలులోకి వచ్చే విధంగా రద్దు చేయబడిందని జిల్లా ఇంచార్జి బేగరి సాయిలు (బండ రెంజల్ ) తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమిటీ రద్దు అనంతరం,కొత్త కమిటీ నియామకం / ఎన్నికలు త్వరలో నిర్వహించబడునని, అప్పటి వరకు అవసరమైన పరిపాలనా వ్యవహారాలు తాత్కాలిక బాధ్యతదారులుగా బేగారి సాయిలు, ఏరోళ్ల ప్రేమ్ కుమార్ ల ద్వారా నిర్వహించబడుతుందని, అందరు సభ్యులు దీనిని గమనించి సహకరించవలసిందిగా కోరారు. రాష్ట్ర తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకాల విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారని బేగరి సాయిలు పేర్కొన్నారు.

# గర్గుల్ గూడెంలో బాలల ఆరోగ్య పరిరక్షణకు సమగ్ర చర్యలు





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**

ఎస్ఏఎం--ఎంఏఎం చిన్నారుల ఎత్తు, బరువు కొలతలు -- బాలామృతం, గుడ్ల పంపిణీపై పర్యవేక్షణ -- ఇంటింటి సందర్శనల ద్వారా తల్లిదండ్రులకు అవగాహనగర్గుల్ గూడెం,

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణను లక్ష్యంగా చేసుకొని ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గుర్తించిన ఎస్ఏఎం (తీవ్ర పోషకాహార లోపం) మరియు ఎంఏఎం (మధ్యస్థ పోషకాహార లోపం) కేటగిరీలకు చెందిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు, బరువులను కొలిచి వాటిని అధికారిక రికార్డుల్లో నమోదు చేశారు. ప్రతి చిన్నారి వయస్సుకు అనుగుణంగా పెరుగుదల ఉందా లేదా అన్న విషయాన్ని విశ్లేషించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, గుడ్లు (ఎగ్స్) సమయానికి అందుతున్నాయా, వాటిని సరైన విధంగా వినియోగిస్తున్నారా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఇంటింటి సందర్శనలు -- తల్లిదండ్రులకు సూచనలు

కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ నేతృత్వంలో బృందం ఇంటింటికి వెళ్లి హౌస్ విజిట్ నిర్వహించింది. తల్లులకు పిల్లలకు రోజువారీగా సమతుల ఆహారం ఇవ్వడం, గుడ్లు, పాలు, పప్పులు, ఆకుకూరలు వంటి పోషకాహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే చిన్నారుల్లో అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

అధికారుల సందేశం

సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ, "చిన్నారుల ఆరోగ్యం బలంగా ఉంటేనే గ్రామ భవిష్యత్తు బలంగా ఉంటుంది. తల్లిదండ్రులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సక్రమంగా వినియోగించుకోవాలి" అని తెలిపారు. ఎస్ఎస్ఎఫ్ ఈ టీం సభ్యులు మోహన్, విజయ్ కుమార్ గ్రామంలో అవగాహన కార్యక్రమానికి సహకరించారు.

అంగన్వాడీ టీచర్లు అంజలి, సంజీవని, జ్యోతిలు పిల్లల వివరాలను నమోదు చేసి, ప్రతి చిన్నారి ఆరోగ్య పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.

గ్రామ ప్రజల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు చురుకుగా పాల్గొని అధికారులకు సహకరించారు. పిల్లల ఆరోగ్య రక్షణలో ప్రభుత్వం, అధికారులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయడం అవసరమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

గ్రామస్థాయిలో ఐసిడిఎస్ శాఖ చేపడుతున్న ఈ చర్యలు చిన్నారుల్లో పోషకాహార లోపం తగ్గించడానికి ఎంతో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు."పిల్లల ఆరోగ్యం -- గ్రామ అభివృద్ధికి బలమైన పునాది" అని కార్యక్రమంలో పేర్కొన్నారు.

## హరీష్ రావుకు టెక్రియాల్ వద్ద ఘన స్వాగతం పలికిన బి ఆర్ ఎస్ నాయకులు

**గాంధారి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర శాసనసభ ఉపనాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అదిలాబాద్ జిల్లా చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ను జైలులో ఉంచిన విషయం తెలుసుకొని పరామర్శించేందుకు ఆయన అదిలాబాద్‌కు బయలుదేరిన సందర్భంగా టెక్రియాల్ వద్ద వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు.పార్టీ నాయకుడు ఆపదలో ఉన్నారని సమాచారం అందడంతో గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి, రామారెడ్డి మండలాల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా హరీష్ రావు కార్యకర్తలను పలకరించి పార్టీ పరిస్థితులపై ఆరా తీశారు. అధికార కాంగ్రెస్ పార్టీని గద్దె దించే వరకు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గౌరవం, గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.హరీష్ రావు వెంట ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జీవన్ రెడ్డి, షాంబీపూర్ రాజు ఉన్నారు. స్వాగతం పలికిన వారిలో సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు, గాంధారి మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రెడ్డి, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు శివాజీ రావు, నర్సింలు, రామారెడ్డి మాజీ



ఎంపీపీ దశరథ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కపిల్ రెడ్డి, శీను నాయక్, గడిల భాస్కర్, సాయ గౌడ్ తదితరులు హాజరయ్యారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అల్లాపూర్‌లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

### ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నివాళులు

పిట్లం, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి)

పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి సర్పంచ్ విజయ పోచయ్య, ఉపసర్పంచ్ కోలన్ నాగేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మల్లేశం పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు పాల్గొని శివాజీ మహారాజ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. శివాజీ మహారాజ్ దేశ స్వాతంత్ర్యం, స్వరాజ్యం కోసం పోరాడిన గొప్ప యోధుడని, ఆయన జీవితం యువతకు ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సమాజ సేవలో శివాజీ మహారాజ్ చూపిన మార్గాన్ని అనుసరించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో యువకులు శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జయజయధ్వానాలు చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువత పాల్గొని శివాజీ మహారాజ్‌కు ఘనంగా నివాళులర్పించారు.



## రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు పెట్ సంగం విద్యార్థుల ఎంపిక





**గాంధారి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో పెట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన సంధ్య యాదవ్, అమ్ములు వాలీబాల్ విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.ఈ నెల 12న జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో వీరు అద్భుత ప్రదర్శన చేసి సెలెక్ట్ కమిటీని ఆకట్టుకున్నారు. దీంతో రాష్ట్ర స్థాయి పోటీలకు వారి ఎంపిక జరిగినట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలలో కామారెడ్డి జిల్లాను ప్రతినిధ్యం వహిస్తూ పెట్ సంగం విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు.విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీలకతీతంగా 60 గ్రామపంచాయతీలకు ఫర్నిచర్ అందించిన సుభాష్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి సౌకర్యవంతమైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత, సంఘసేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ముందుకు వచ్చారు. బీబీపేట్ మండలం జనగామ గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి గురువారం కామారెడ్డి నియోజకవర్గంలోని 60 గ్రామపంచాయతీలకు కుర్చీలు, టేబుళ్లు అందజేశారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ గ్రామ సర్పంచి మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పాత స్వామి, వార్డ్ మెంబర్లు నరసింహ చారి, వంశి, తుజాల్పూర్ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, అశోక్ గౌడ్, జనగామ గ్రామానికి చెందిన బోధ సాయికుమార్, కప్పెర వెంకటరామిరెడ్డి, చాట్ల బాబు, చింతల రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ బాటలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19**

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది దానిలో భాగంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ శివాజీ బాటలో మత సామ్రస్యాన్ని కాపాడుదామని అన్నారు. మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ వీరోచిత పోరాటం చేశాడని అన్నారు ఆ పోరాటంలో శివాజీ కూడా కుల వివక్షకు గురయ్యాడని ఆయన పట్టాభిషేకానికి పీష్వా బ్రాహ్మణులు ముందుకు రాకపోవడంతో కలకత్తా నుండి గంగాభట్ అనే బ్రాహ్మణుని పిలిపించి శివాజీ ఉన్న బరువు గల బంగారం ఇస్తేనే పట్టాభిషేకం చేస్తామని అనడంతో బంగారం ఇచ్చిన కూడా కాలి బొటన వేలుతో తిలకం దిద్ది పట్టాభిషేకం చేశారని గుర్తు చేశారు. అంతటి శివాజీ మహారాజ్ నే వివక్షకు గురిచేసిన చరిత్ర పీస్వా బ్రాహ్మణులదని అన్నారు శివాజీ చేసిన పోరాటం అణచివేయబడ్డ ప్రజల కోసం, మరాఠా సామ్రాజ్య కోసం చేశారని కేవలం ఒక మతం కోసం కాదని అన్నారు ఆయన సైన్యంలో సర్వ సైన్యాధ్యక్షులుగా ముస్లింలను నియమించారని అది అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు . శివాజీ పోరాటం రాజ్య స్థాపన లక్ష్యమే కానీ మత రాజ్యాన్ని స్థాపించడం కాదని



అన్నారు. బహుజనుల ఆరాధ్య స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్ గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు విట్టల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్ నితిన్ సాయి నవీన్ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎన్, ఫ్యూజన్ లా వెనకున్న మతలబ్ ఎంటి

**-- ఎం ఎస్ ఎన్ పరిశ్రమపై జేఏసీ సవతి ప్రేమ ఎందుకు**
**-- పరిశ్రమపై ప్రశ్నిస్తే జేఏసీ గ్రూపు నుండి తొలగింపు**
**-- ఇంటి దొంగలకు ముడుతున్న ముడుపులు**
**- ఎంఎస్ఎన్ పరిశ్రమ మూతపడితే, ఫ్యూజన్ అనుమతులు రద్దు అయినట్లే**
**-- పరిశ్రమ తొలగింపులో ఒంటరి పోరాటనికి సిద్ధం**
**-- గొల్ల మహేందర్ యాదవ్**

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 19 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

బిక్కనూరు పట్టణ శివార్లలో గత 15 సంవత్సరాల క్రితం అతి చిన్న పరిశ్రమగా ఏర్పడి ప్రస్తుతం నాలుగు యూనిట్లతో ఏర్పడి, 16 యూనిట్లుగా రూపాంతరం చెంది 300 ఎకరాల్లో వ్యాపించుకుపోయింది. ఇన్ని సంవత్సరాలుగా రసాయనాలను వదులుతూ వాతావరణ కాలుష్యానికి మూల కారణమైన ఈ పరిశ్రమను వదిలేసి, ఇంకా నిర్మాణం కూడా జరగని ఫ్యూజన్ పరిశ్రమపై విరుచుకు పడడం పరిశ్రమలకు వ్యతిరేకంగా ఏర్పడ్డ జేఏసీకే వదిలేస్తున్నా. చిన్న మొక్కగా ఎదిగి మహావృక్షంగా రూపాంతరం చెందిన ఎంఎస్ఎన్ పరిశ్రమను మొదట లాకౌట్ చేస్తే, దానంతట అదే ఫ్యూజన్ పరిశ్రమ అనుమతులు రద్దవుతాయి. దీనిపై దృష్టి సారించకుండా ఫ్యూజన్ పరిశ్రమ పై ఎగబడుతున్నారు. జేఏసీ తీరు చూస్తుంటే పరిశ్రమపై సవతి ప్రేమ చూపుతున్నట్టు అనిపిస్తుంది అని గొల్ల మహేందర్ యాదవ్ తీవ్రంగా ఖండిస్తున్నాడు. ఎంఎస్ఎన్ పరిశ్రమ నుండి ఎవరికి ఎంత ముడుపులు ముడుతున్నాయో చిట్టా నా దగ్గర ఉందని, సమయానుసారం పేర్లను బయటికి తెలియపరుస్తానని హెచ్చరించాడు. పరిశ్రమ నుండి వెలువడిన వాయు కాలుష్యం వల్ల నా తండ్రి ప్రాణాలు పోయినప్పటికీ, ఏ ఒక్క అధికారి స్పందించకపోగా, నా తండ్రికే జరిగిన దుస్థితి వేరే ఎవరికీ రాకూడదన్న దృఢ సంకల్పంతో పరిశ్రమలపై ఒంటరి పోరాటానికి సిద్ధపడ్డానని తెలిపారు.



## సోమ్లి సత్తి--సవాసత్తి మందిరంలో ఘనంగా బామన్ పండుగ ముగింపు

**గాంధారి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న బావి సమీపంలో, పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న లబనా మంజ కుటుంబాల ఇంటి దేవతలైన సోమ్లి సత్తి--సవాసత్తి మందిరంలో బామన్ పండుగ ముగింపు కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కొండాపూర్ తాండకు చెందిన మంజ దౌలత్ రామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ చివరి రోజున విశేషంగా జరిగాయి. లబనా నాయకులు, యువకులు, మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి పండుగను నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. మొత్తం 14 మంది ఉపవాసం ఉండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక్కపొద్దు విడిచారు.భోగ్ కార్యక్రమంలో భాగంగా అగ్ని గుండంలో నెయ్యి, ప్రసాదం సమర్పిస్తూ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. లబనా సంప్రదాయ రీతిలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ తాండ నాయకులు మంజ రాతిరామ్ నాయక్, పెల్య సాయిమాల్, పెల్య ఛత్రు, మంజ జీవన్ తదితరులతో పాటు పెద్ద తాండ నాయకులు, లబనా యువకులు, మహిళలు పాల్గొన్నారు



## ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి జయంతి వేడుకలు

**సదాశివనగర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆర్య క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ సాహసాలు, పరాక్రమం, దేశభక్తి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు, స్వరాజ్య స్థాపనలో చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. శివాజీ జయంతిని ప్రభుత్వం అధికార సెలవుదినంగా ప్రకటించి రాష్ట్రస్థాయిలో ఘనంగా నిర్వహించాలని సంఘం ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కాట్యాడ బాపూరావు అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షులు తూర్పు రవీందర్ రావు, కార్యదర్శి సోమరి సంజీవ్ రావు, కోశాధికారి కాట్యాడ పందరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాట్యాడ రాధాబాయి శ్యామ్ రావు, ఉప సర్పంచ్ కాయ్యాల నర్సింలు, వార్డు సభ్యులు హరీష్ రావు, తూర్పు గణేష్, రాజేందర్ రావు, సతీష్, సంతోష్, లక్ష్మన్ రావు, కాట్యాడ ప్రభాకర్ రావు, సోమరి సంతోష్ రావు, పర్వతు రావు పాల్గొన్నారు



## నాగ్లూర్, గాంధారి,మతుసంగంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి







**గాంధారి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం నాగ్లూర్ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాగ్లూర్ గ్రామ ప్రజలు, హిందూ సోదరులు, శివాజీ అభిమానులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవిష్యత్తులో శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణాన్ని సమిష్టిగా పూర్తి చేసేందుకు అందరి సహకారం అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా గాంధారి మండల కేంద్రంలో కూడా శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని మతు సంగం గ్రామంలో కూడా వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాలకు పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**- రామేశ్వర్ పల్లి లో హిందుస్థాన్ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో**

కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 19 భిక్కనూరు (ప్రజా జ్యోతి)

రక్తంలో వీరత్వం- శ్వాసలో స్వదేశభక్తి నింపుకున్న చత్రపతి శివాజీ 369వ జయంతి వేడుకలను భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో హిందుస్థాన్ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీకి దేశం పట్ల ఉన్న ప్రేమ, హిందుత్వం పట్ల ఉన్న మమకారం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు తక్కల్ల రాజేందర్ రెడ్డి, బిజెపి జిల్లా కోశాధికారి రెడ్డి గారి రమేష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సెక్రటరీ శ్యామ్, బద్ధం ఇంద్రకరణ్ రెడ్డి, వీడిసి అధ్యక్షులు మద్ది సూర్యకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





### చత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మాసాన్నిపల్లి పెరుమాండ్లు ఆధ్వర్యంలో

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19**

బీబీపేట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ సాహసాలు, పరాక్రమం, దేశభక్తి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్య సాహసాలు స్వరాజ్య స్థాపనలో చేసిన కృషి చిర స్మరణీయమని కొనియాడారు, శివాజీ బాటలో మత సామ్రాజ ?యాన్ని కాపాడుదామని మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ విరోచిత పోరాటం చేశారని పేర్కొన్నారు. చత్రపతి శివాజీకి దేశం పట్ల ఉన్న ప్రేమ, త్వం పట్ల ఉన్న మమకారం నేటి యువత ఆదర్శప్రాయంగా తీసుకోవాలి తెలిపారు. అనంతరం శివాజీ విగ్రహంతో డీజే చప్పుళ్ళతో ఆటపాటలతో గుర్రపు స్వారీ లతో పుర వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏదుల సాత్విక సాయి, ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వివిధ వార్డు సభ్యులు, పుర ప్రముఖులు,పెద్దలు, మహిళలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



కోటగిరి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20



భారతీయ వీరత్వానికి, పౌరుషానికి ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కల్లూరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ యువకులు మరియు పెద్దలు కలిసి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ నడిబొడ్డున కాషాయ జెండాను ఆవిష్కరించారు. 'జై శివాజీ.. జై భవాని' అనే నినాదాలతో కల్లూరు పురవీధులు మారుమోగాయి.జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ చేసిన పోరాటాలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. హిందూ ధర్మ రక్షణలో శివాజీ చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్నూరి రాంరెడ్డి, విల్లేజ్ కమిటీ అధ్యక్షులు పాశం బాలకృష్ణ, గ్రామ పెద్దలు మక్కయ్య, మేత్రి చరణ్, శివాజీ యూత్ అధ్యక్షులు గొల్ల రాకేష్,చరణ్, మల్లేష్, గంగాధస్, విజయ్, విట్టల్, నిరడి సాయికుమార్,వెంకటేష్, గంగారాంహనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టీజీవిపి ఆధ్వర్యంలో చత్రపతి జయంతి వేడుకలు

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 19 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు పట్టణంలోని తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు భరత్ రాజ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భరత్ రాజ్ మాట్లాడుతూ.. బ్రతికితే శివాజీలా బతకాలి చస్తే శంబాజీల చావాలి అని, ఓపికతో ఉంటే ఓటమి కూడా గెలుపునిస్తుందని చత్రపతి శివాజీ మహారాజ్ నిరూపించాడని తెలిపాడు. ఈ కార్యక్రమంలో విజయ్, అభి, శ్రీనిధి, గాయత్రి, అంకిత పాల్గొన్నారు.



## సిఎం కప్ రాష్ట్ర స్థాయి కి కమ్మర్పల్లి విద్యార్థిని ఎంపిక.

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 19ప్రజా జ్యోతి.**



కమ్మర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బుష్రా సిఎం కప్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు ఎంపికయింది. ఈ నెల 20నుండి 23వరకు మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటుందని పీడీ వేముల నాగభూషణం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సాయన్న , సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్,ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్,వీడీసీ అధ్యక్షులు బోగ రామ స్వామి , సభ్యులు బుచ్చి మల్లయ్య , పాఠశాల ఉపాధ్యాయ బృందం , గ్రామ యువకులు, గ్రామ ప్రజలు విద్యార్థిని బుష్రా ను అభినందించారు.

## విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణ



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 19 భిక్కనూరు (ప్రజా జ్యోతి)**

భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివ్య ఆదేశాలతో... బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి పరీక్షల నిర్వహణ చేశారు. వైద్యాధికారులు డాక్టర్ మనోజ్, ఆఫీసర్ రవీందర్ పాటిల్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. అవసరమున్న వారికి అద్దాలతో పాటు మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## టేక్రియాల్ లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి**

ఈరోజు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు టేక్రియల్ లో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని వారి యొక్క చిత్రపటానికి పూలమాలతో శివాజీ గారిని స్మరిస్తూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లలిత చిట్టిబాబు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సుధాకర్, రాయల రాజు, బాల సాయిలు, కొనింటి చిన్న సాయిలు, సుంకరికార్తిక్, కొత్తపల్లి రాకేష్ , పెద్ద పోతన గారి రాజేష్, పండు శ్రీకాంత్, గడ్డమీద రాజు, సురేష్, నిఖిల్, శాండీ తదితరులు పాల్గొన్నారు

## లింబూర్ గ్రామంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**డోంగ్లి, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల కేంద్రంలోని లింబూర్ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహానికి సర్పంచ్ సుజాత శివారెడ్డి,ఉప సర్పంచ్ మానేవార్ సంతోష్, పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు పాల్గొని శివాజీ మహారాజ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. శివాజీ మహారాజ్ దేశ స్వాతంత్ర్యం, స్వరాజ్యం కోసం పోరాడిన గొప్ప యోధుడని, ఆయన జీవితం యువతకు ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు,గ్రామాభివృద్ధి,సమాజ సేవలో శివాజీ మహారాజ్ చూపిన మార్గాన్ని అనుసరించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో యువకులు శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జయజయధ్వనాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు,



# బాల్క సుమన్ ను వెంటనే విడుదల చేయాలి

**-బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

**--ఆదిలాబాద్ జైల్లో ఉన్న సుమన్ ను హరీష్ రావుతో కలిసి పరామర్శించిన జీవన్ రెడ్డి**

**-ఆర్మూర్ వద్ద హరీష్ రావు, జీవన్ రెడ్డి లకు గులాబీ శ్రేణుల స్వాగతం**

ఆర్మూర్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)
క్యాతనపల్లిలో అధికార మదంతో కాంగ్రెస్ నేతలు సాగించిన దౌర్జన్యాలను అడ్డుకున్నందుకు మాజీ శాసనసభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి జైలులో నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.బాల్క సుమన్ అరెస్టు కాంగ్రెస్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఆదిలాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధించిన బాల్క సుమన్ ను గురువారం మాజీ మంత్రి హరీశ్ రావు తో కలిసి జీవన్ రెడ్డి పరామర్శించారు. అంతకు ముందుహైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ బయలుదేరిన మాజీ మంత్రి హరీశ్ రావు , జీవన్ రెడ్డి తదితరులకు మార్గ మధ్యంలో పలుచోట్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముఖ్యంగా ఆర్మూర్ వద్ద హరీష్ రావు కు ఘనస్వాగతంపలికిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పోలీసులు అధికార పార్టీకి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ కనీవినీ ఎరుగని రీతిలో అరాచకాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యా న్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నదని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.క్యాతనపెల్లి



మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినా బెదిరింపులు, దాడులకు పాల్పడుతూ అరెస్టు చేసి మున్సిపాలిటీనీ కైవసం చేసుకునే కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇదేం అన్యాయం అని ప్రశ్నిస్తే కేసులతో బెదిరించడం ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనమా అని ప్రశ్నించారు.
ప్రభుత్వ అరాచకాలను నిలదీస్తే అక్రమ కేసులు, బెదిరింపులా? అని ఆయన నిలదీశారు. ఇదేం ఇందిరమ్మ రాజ్యం?, ఇదేం ప్రజాపాలన? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు, అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ నైతిక విలువలను కాలరాస్తున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని విస్మరించి, పోలీసు యంత్రాంగాన్ని ఆధారంగా చేసుకుని అహంకార ధోరణితో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.
పెద్ద పెద్ద నియంతలే మట్టికొట్టుకుపోయారు, నువ్వెంత రేవంత్? అని ఆయన మండిపడ్డారు.బాల్క సుమన్‌ను తక్షణమే నిర్బంధం నుంచి విడుదల చేసి, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా క్యాతన్‌పల్లి చైర్మన్ ఎన్నిక నిర్వహించే బాధ్యతను ఎన్నికల కమిషన్ చేపట్టాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19**
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచావో -- బేటి పడావో కార్యక్రమంలో భాగంగా, మహిళా--శిశు--వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా భీంగల్ ప్రాజెక్ట్ పరిధిలోని భీంగల్ మండల కేంద్రం లో గల మైనారిటీ రెసిడెన్టియల్ బాయ్స్ స్కూల్ లో యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఆర్ ఎడ్యుకేషన్ ట్రైనర్ అపర్ణ మేడం గారు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న లింగ వివక్షత అంశాలను ఉదాహరణలతో వివరించి, యువ కిశోర బాలురలో లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. లింగ వివక్షత పై బాలురకు అవగాహన కల్పించారు లింగ వివక్షతను వినడంలో వారి యొక్క పాత్ర తెలియజేసారు మరియు డ్రగ్స్ అబ్యూస్, పోక్సో చట్టం గురించి వివరించడం జరిగింది... మరియు ఈ శిక్షణ కార్యక్రమంలో బాలురు--బాలికల మధ్య సమాన హక్కులు, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు, మహిళలు మరియు బాలికలపై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు.



అలాగే బాల్యవివాహాలు, బాలలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు. ఈ శిక్షణ ద్వారా యువ కిశోర బాలురలో సానుకూల దృక్పథం పెరిగి, లింగ సమానత్వాన్ని పాటించే సమాజ నిర్మాణానికి వారు తోడ్పడతారని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శారదా , విజయ రాణి, స్కూల్ ప్రిన్సిపాల్, మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులు డిహెచ్ఈ డబ్ల్యు సిబ్బంది స్వప్న,సౌమ్య, కవిత పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవే ఆదర్శం సేవే మార్గం

**-ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్**

ఆర్మూర్, పిబ్రవరి 19(ప్రజాజ్యోతి)

ఆర్మూర్ నియోజకవర్గస్థాయి ప్రజలకు సేవ చేసేందుకే అయ్యప్ప ఫౌండేషన్ ను ఏర్పాటు చేశామని మాజీ మున్సిపల్ చైర్మన్, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలో ఘనంగా అయ్యప్ప ఫౌండేషన్ సంస్థను ప్రారంభించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ అయ్యప్ప శ్రీనివాస్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. ఇప్పుడు అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ తాను కౌన్సిలర్ నుండి మున్సిపల్ చైర్మన్ గా ప్రజలకు మంచి సేవలు అందించానని అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సిద్ధుల గుట్టపై తన సొంత ఖర్చులతో అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించామని, ఆ స్వామి వారి పేరును తన ఇంటిపేరుగా మార్చుకున్నానని అని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు, పేదవారికి నా వంతుగా సేవ చేయాలని ఉద్దేశంతోనే ఫౌండేషన్ ను ప్రారంభించామని తెలిపారు. ఫౌండేషన్ సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ చేపూర్ గణేష్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ వన్నెల్ దేవి లావణ్య, ముఖ్య సలహాదారులు రిటైర్డ్ ఎంఈవో సాయన్న, రిటైర్డ్ టీచర్ ఆకుల గంగాధర్, శెట్పల్లి నారాయణ, పుట్టి మురళీ, తేడ్డు బాల్ రెడ్డి, పుప్పాల రాజలింగం, జంబి హనుమన్ ఆలయ మాజీ చైర్మన్ గోర్త దేవేందర్, వార్త రాజేందర్, బొబిడే గంగమోహన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మల్లేష్ గౌడ్, ఒడ్డేన్న, మధుసూదన్, లింబాద్రి గౌడ్, మోహన్, లక్ష్మణ్, నరసయ్య, గిరి, అల్లకొండ హరీష్, లింగం పాల్గొన్నారు.




# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**
బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆద్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి,ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిధులుగా పిట్ల కృష్ణ మహరాజ్,జిల్లా దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రసాద్ పటేల్,మహారాష్ట్ర భజరంగ్ దల్ ఉపాధ్యక్షులు గజానన్ పటేల్ ,ప్రముఖ వక్త జిల్లా ధర్మ జాగరణ-టోలి ఉమేష్ దాండేగావ్ కార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ మహరాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అనంతరం చిన్న మామది గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు యువకులు ఏకం కావాలని గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,మాజీ సర్పంచ్లు,గ్రామ పెద్దలు,జనని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బస్సుల సౌకర్యం కల్పించిన సర్పంచ్

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19**
బీబీపేట్ మండలంకు సర్పంచ్ ఏదుల్లా సాధ్వీక సహకారంతో బిబిపేట నుండి ఉదయం జేబీఎస్ వరకు బస్సు రవాణా కొనసాగుతుందనీ తెలిపారు.సమయ పాలనఉదయం 5.30 బీబీపేట్ నుండి జెబియస్ వరకు మరియు రాత్రి కామారెడ్డి నుండి బీబీపేట్ వరకు 8.30 నుండి 9.30 వరకు బయలుదేరుతుందని తెలిపారు. బిబిపేట సర్పంచ్ ఏదుళ్ళ సాధ్వీక మాట్లాడుతూ మండలప్రజలకి బస్సు సౌకర్యాలు తక్కువ ఉండడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారని గ్రహించి సర్పంచ్ గా గెలిచిన అతి తక్కువ సమయంలోనే కామారెడ్డి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి బస్సు సౌకర్యం కల్పించిన సర్పంచ్ కి మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపీ హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం కప్ వాలీబాల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక

**మెండోరా: ఫిబ్రవరి /19 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ లో నిర్వహించిన సీఎం కప్ నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో అండర్-18 విభాగంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.పోచంపాడు గ్రామానికి చెందిన ఆకాష్, కౌశిక్ మరియు మయూర్ యాదవ్ లు నిజామాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ అద్భుత ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.



ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 19 నుండి 22 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో జరుగనున్నాయి. వీరు అక్కడ జరిగే పోటీలలో తమ ప్రతిభను చాటనున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాధురి రాజు తో పాటు గ్రామస్తులు క్రీడాకారులను అభినందించి, రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గ్రామానికి కీర్తి తీసుకొచ్చిన ఈ యువ క్రీడాకారులపై గ్రామ ప్రజలు గర్వం వ్యక్తం చేస్తున్నారు. పోచంపాడు గ్రామానికి ఇది గర్వకారణం కావడంతో పాటు యువతకు ప్రేరణగా నిలిచింది.

# ఫ్లెక్సీని చింపి వేశారు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**
నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం జల్లాపల్లి ఆభాది గ్రామంలో శివాజీ మహారాజ్ కు సంబంధించిన ఫ్లెక్సీని చింపి వేసినట్టు పలువులు తెలిపారు. ఈ విషయం పై పలువురు నా రాజుగా ఉన్నారు.



# తిమ్మాపూర్ లో డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రమదానం

**మోర్తాడ్ ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం జాతీయ సేవా పథకము ప్రత్యేక శీతాకాల శిబిరం భాగంగా క్లీన్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ శ్రమదానం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వెంకటేశ్వర దేవాలయము ప్రాంగణము ప్రధాన వీధులలో శ్రమదానం కార్యక్రమాన్ని వాలంటర్లు న ప్రాంగణమంతా శుభపరిచి భారతదేశాన్ని తురుష్కుల అరబ్బుల దండయాత్రల నుంచి కాపాడి దేశ సమైక్యతను సమగ్రతను పెంపొందించిన గొప్పమహామేధావి దేశభక్తుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ అని గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ కొనియాడారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశభక్తులు చూపిన బాటలో భారత దేశ ఐకమత్యాన్ని పెంపొందించాలని అదేవిధంగా విద్యార్థులలో గ్రామస్తులలో దేశభక్తిని పెంపొందించాలని ప్రోగ్రాం అధికారి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మర్రిపల్లి భూపతి అభిలాషించారు ఈ సందర్భంగా విద్యార్థుల వాలంటీర్ల సేవలను గ్రామస్తులు సర్పంచ్ వార్డ్ మెంబర్లు పుర ప్రముఖులు అభినందించారు .ఈ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని



నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీ పెద్దన్న గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ సెక్రెటరీ యువకులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా బోధన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన తూము పద్మరెడ్డి చైర్మన్,వైస్ చైర్మన్ ఇలియాస్అలీపదవి బాధ్యతలు

**బోధన్ టౌన్ ప్రజా జ్యోతి**

బోధన్ స్థానిక నగర మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు అధికారికంగా పదవి స్వీకారం చేశారు.పదవి స్వీకార కార్యక్రమం నగర మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. కొత్తగా ఎన్నికైన మరియు వార్డు కౌన్సిలర్లు ప్రజలకు సేవ చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు.ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలన మరియు నగర మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వారు హామీ ఇచ్చారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పౌరులు హాజరయ్యారు.

# భవిత కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారులు.



**రెంజల్, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా అధికారి కృష్ణవేణి సందర్శించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన ఈ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ముందుగా సాటాపూర్ గ్రామంలో గల భవిత కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితువు పలికారు. యాక్టివిటీ రూమ్, థెరపి రూమ్, ఆఫీస్ గదితో పాటు భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో గల సదుపాయాల గురించి పిల్లలకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో జరిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్,



ఎమ్మార్వో శ్రావణ్ కుమార్,ఎంఈఓ ఆంజనేయులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, సర్పంచ్ సుహాసినినితిన్,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19**

నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో రహత్ నగర్ కొత్తండ గ్రామపంచాయతీ... భూక్య మోహన్ నాయక్ సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది... పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ తిరుపతి ఉపసర్పంచ్ సేవాలాల్ నాయక్ వీడిసి చైర్మన్ గోపాల్ నాయక్ సోషల్ మీడియా వారియర్ భూక్య మోహన్ నాయక్ రహత్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు రాజు వార్డ్ మెంబర్ భూక్య సేబిలాల్ కొత్త తండా ఉపసర్పంచ్ శోభన్ నాయక్ మాజీ సర్పంచ్ రాజు నాయక్ విజయేందర్ నాయక్ రవి మంగ్య నాయక్...

నాయకులు యువకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**రెంజల్, ఫిబ్రవరి/ 19 (ప్రజా జ్యోతి) :**

రెంజల్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ 396వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి, ఉప సర్పంచ్ మానసరాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ కి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన చత్రపతి శివాజీ మారాట యోధుడు ఒక సామ్రాజ్యం ఏర్పాటు చేసి మారాట సామ్రాజ రక్షణ కొరకు బ్రిటిష్ కబంధహస్తాల నుంచి భారత్ కాపాడిన మహావీరుడు అతను ఇక్కడి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. ఎందుకంటే ఇప్పుడు దేశం అభివృద్ధి అంటేనే యువత మీద ఆధారపడింది కాబట్టి యువత ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి రథయాత్ర

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి. 19

దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో, పాడి పంటలతో బాగుండాలన్న ఉద్దేశ్యంతోనే కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు జనవరి 29 నుండి మార్చ్ 27 వరకు జగద్గురు స్వామి సత్యానంద సరస్వతి నవతి ఆధ్వర్యం లో శ్రీ రామ నవమి రథయాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ గణేష్ దాస్ మహారాజ్, సత్యనారాయణ మహారాజ్, శివరాం మహారాజ్ గురువారం తెలిపారు. ఈ యాత్రలో భాగంగా గురువారం నిజామాబాద్ జిల్లా ఇందలవాయి మండలం లోని దేవిఘాట్ దేవి తండా వద్ద శివరాం మహారాజ్ ఆధ్వర్యం లో అల్పాహార విందును తీసుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ దాస్ మహారాజ్ మాట్లాడుతూ దేశ ప్రజలంతా క్షేమంగా ఉండాలన్న ఉదేశ్యం తోనే దేశం మొత్తం అన్ని రాష్ట్రాలను తిరుగుతూ రెండు నెలల పాటు యాత్ర చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.



# ప్రైవేట్ బ్యాంకు పాఠశాలను సీజ్ చేయడం సరికాదు

**బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు మల్యాల నర్సారెడ్డి - ఎంఎన్ఆర్**

**ఆర్మూర్,ఫిబ్రవరి 19ప్రజాజ్యోతి**



ఆర్మూర్ ప్రైవేట్ బ్యాంకు ఎందరికో విద్యను అందించిన సెయింట్ పాల్స్ పాఠశాలను సీజ్ చేసే దుశ్చర్యకు పాల్పడం సరికాదని యువజన నాయకుడు మల్యాల నర్సారెడ్డి ఖండించారు.తప్పుడు ఆధారాలతో వారి గౌరవానికి భంగం కలిగించేలా చేయడం తప్పు పద్ధతిని దుయ్యబట్టారు.ఇలాంటి చర్యలతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకే కాకుండా విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని చెప్పారు. ఆర్మూర్ ప్రాంతంలో ప్రశాంతంగా కొనసాగుతున్న పాఠశాలలపై ఇలాంటి దాడులు చేస్తే చర్యలు ఊహించలేని విధంగా ఉంటాయని హెచ్చరించారు.ఎందరో పేదలకు ఉచిత విద్య అందించి సెయింట్ పాల్ స్కూల్ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతుందన్నారు.